
షాడో ఇన్ ది జంగిల్
MVS
PUBLICATIONS
మధుబాబు

# షాడో ఇన్ ది జంగిల్

(షాడో స్పై థ్రిల్లర్)

రచన

మధుబాబు

*© Author*

*© Madhu Baabu*

*This digital book is published by -*

*కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.*

*సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.*

*All rights reserved.*

*No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.*

# షాడో ఇన్ ది జంగిల్

"...ఎందుకిలా జరుగుతోంది? దీనికి కారణమేమిటి?"

జనరల్ కివోస్కి ప్రశ్నలకు సమాధానం రాలేదు. ఆయన సహచరులు అందరూ తలలు వంచుకున్నారు.

"మన శక్తియుక్తుల నన్నిటినీ ధారపోసి ఆ రాకెట్లను తయారుచేశాం. ప్రయోగదశలో సరిగానే పనిచేసి, అంతరిక్షంలోకి వెళ్ళగానే దెబ్బతినటానికి కారణం ఏమిటి?"

ఆవేశంగా అంటున్న కివోస్కి మాటలకు మళ్ళీ మౌనమే సమాధానం అయింది. సోవియట్ ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్ హెడ్ 'పియరీ' ఒక పక్కగా నిలబడి మౌనంగా ఆలకిస్తున్నాడు ఆ సంభాషణను.

పంటల రక్షణకోసం వాతావరణాన్ని ముందే పరిశీలించి, హెచ్చరికలు పంపే సాధనాలను తయారుచేసి అంతరిక్షంలోకి పంపింది రష్యా. ఆ పరికరాలకు మరికొన్ని ఎలక్ట్రానిక్ వుపకరణాలను తగిలించాలి. రాకెట్ల ద్వారా వాటిని పైకి పంపి అంతరిక్షంలోనే వాటిని ఎటాచ్ చెయ్యాలి. అప్పుడుగాని ఆ సాధనాలు తమ పని ప్రారంభించవు.

అయితే ఆ పని యింకో నెల రోజులలోగా జరిగిపోవాలి. అలా జరుగని పక్షంలో సూర్యుడి నుంచి వెలువడే అల్ట్రాసోనిక్ కిరణాల నుంచి రక్షణ లేకపోవడం మూలంగా ఆ సాధనాలన్నీ పాడైపోతాయి.

రష్యా ఇంతవరకు మూడు రాకెట్లను పంపించింది. ఆ మూడూ అంతరిక్షంలోకి లేవగానే పాడైపోయి పగిలిపోయాయి. కారణం ఎవరికీ అంతుబట్టడం లేదు.

నాలుగో రాకెట్ మరో నాలుగు రోజులలో బయలుదేరబోతున్నది. అది కూడా మొదటి రాకెట్ల మాదిరే నాశనమై పోతుందేమోనన్న భయం అందరి మనస్సులలోను బలంగా పాతుకుపోయింది.

తిరిగి అలాంటి రాకెట్లను తయారు చేయటానికి మరో మూడు నెలల గడువు కావాలి. కాని నెలలోపల ఆ ఎలక్ట్రానిక్ సాధనాలు అంతరిక్షంలోకి చేరుకోకపోతే యింతవరకూ పడిన శ్రమ అంతా వృధా అయిపోతుంది.

రాకెట్లను తయారుచేయటం సులభమే. కాని అంతరిక్షంలో భూమిచుట్టూ తిరుగుతున్న ఆ సైంటిఫిక్ సాధనాలను తయారుచేయటం మరి కుదరదు. అపూర్వమైన ఆ పరికరాలను తయారుచేసిన ఇంజనీర్లు ఇద్దరూ ఒక కారు యాక్సిడెంట్‌లో మరణించారు.

జనరల్ కిపోస్కి ఆవేశంగా ఏదో అంటూనే వున్నాడు. మెల్లిగా బయటికివచ్చి , తన కారెక్కాడు పియరీ.

అతని హృదయంలో ఆలోచనలు అగ్నిపర్వతాల్లా కుతకుత లాడుతున్నాయి.

అంతరిక్షంలో రెండ్లు కొడుతున్న సాధనాలను చేరుకోవాలంటే తమ రాకెట్లు భూమి మీదినుంచి ఒక నిర్దిష్టమైన దిశలో ప్రయాణించాలి.

ఆ మార్గం... ఆర్కిటిక్ సముద్రంలో వున్న షార్క్ దీవుల మీదుగా ప్రయాణిస్తుంది. షార్క్ దీవులు సోవియట్ రష్యాకు విద్రోహకచర్యలు ప్రారంభించారా? చేస్తున్నట్లు ఆధారాలు సంపాదించటం ఎలా? ఒకవేళ తమ ప్రయత్నాలకు అడ్డు ఆ దీవులనుంచే వస్తుందని నికరంగా తెలిస్తే ఎదుర్కోవటం ఎలాగ?

గట్టిగా నిట్టూర్చి కారులో వెనక్కువాలి కూర్చున్నాడు పియరీ. పదినిముషాల తర్వాత ఇంటెలిజెన్స్ హెడ్‌క్వార్టర్స్‌ని సమీపించింది కారు.

కారు దిగి సరాసరి కంప్యూటర్స్ వున్న అంతస్తుకు వెళ్ళాడు పియరీ.

ఒకపెద్ద కంప్యూటర్ ముందు కూర్చుని వున్న నలుగురు ఆపరేటర్లు పియరీని చూడగానే వినయంగా లేచినిలబడ్డారు.

"కంప్యూటర్‌కి సజెషన్స్ ఇవ్వండి. షార్క్ ఐలండ్స్‌లో అంతర్యుద్ధాలు జరుగుతున్నట్లు వార్తలొచ్చాయి. ఆ దీవులన్నీ దట్టమైన అరణ్యాలతో నిండివున్నాయి. ఈ పరిస్థితుల కన్నిటినీ తట్టుకొని, మనకు

కావల్సిన సైంటిఫికల్ ఇన్ఫర్మేషన్‌ని నెలరోజుల లోపల అందించగల నేర్పరి నాకు కావాలి. మన గూఢచారుల్లో అటువంటివారు ఎవరున్నారు?" హుందాగా అన్నాడు పియరీ.

కంప్యూటర్ ఆపరేటర్లు ఆ విషయాలను టేప్ మీదికి ఎక్కించి కంప్యూటర్ లోకి పంపించారు పదిక్షణాలలో ఆన్సర్ వచ్చింది.

"ఏజెంట్ నెంబర్ వన్ -- రాజకీయ సంబంధమైన విషయాలను సేకరించటంలో నిపుణుడు. అతనికి అరణ్యాల గురించి తెలియదు."

"ఏజెంట్ నెంబర్ త్రీ, సెవెన్... సిక్ లిస్టులో వున్నారు. మరో నాలుగు నెలలదాకా వారిని వుపయోగించటానికి వీలులేదు."

"ఏజెంట్ నెంబర్ ఫైవ్... అరణ్యాలను గురించి తెలిసినమనిషి. కాని షార్క్ ఐలండ్స్‌లో వున్న పరిస్థితులను తట్టుకొనే మెంటల్ స్టెబిలిటీ ఆమెకు లేదు."

వరసగా సోవియట్ సీక్రెట్ ఏజంట్ల గొప్పలు, లోపాలు వివరించింది కంప్యూటర్.

సిగార్‌ను వెలిగించుకొని సాలోచనగా ఆ వివరాలన్నిటినీ పరిశీలించాడు పియరీ.

పది నిముషాలపాటు ఆలోచించి ఒకేఒక ప్రశ్న వేశాడు

"ఈ పనిని సానుకూలపరచగల ఏజెంట్ ఎవరు?"

గిరగిరా తిరిగాయి కంప్యూటర్ లోని టేపులు. ఒక్క నిముషం సేపు ప్రపంచంలో వున్న సీక్రెట్ ఏజంట్లనందర్నీ పరిశీలించింది. నిముషం గడవగానే ఒక పెద్ద నీలంరంగు కాగితం కంప్యూటర్ అరలో నుంచి టేబుల్ మీదికి వచ్చిపడింది.

ఆ కాగితం మీద ఒక ఫోటో ముద్రించి వుంది. ఫోటో కింద ఆ వ్యక్తి వివరాలు ప్రింట్ చేయబడ్డాయి.

ఆ కాగితాన్ని చూడగానే చిరునవ్వు నవ్వాడు పియరీ.

ఎగ్జాక్ట్ లీ! ఈ పరిస్థితులలో సోవియట్స్‌కి సాయం చేయగల వ్యక్తి అతనొక్కడే.

యస్! ఏ పరిస్థితినయినా ఎదుర్కోగల సామర్థ్యం ఒక్క షాడోకే వుంది. ప్రపంచంలో అతన్ని మించిన స్పై ఎవరూ లేరు.

"ఆల్ రైట్... భారతదేశానికి అర్జంట్ కేబిల్ ఒకటి పంపించండి. మన రాయబారిని కాంటాక్ట్ చేసి షాడోని మాస్కో రప్పించే ఏర్పాట్లు చేయండి." తన అనుచరులకు ఆర్డర్స్ యిచ్చి బయటకు వచ్చాడు పియరీ.

రెండు క్షణాలలో ఒక కేబిల్ గ్రాం... భారతదేశానికి చేరుకునే ప్రయత్నం చేయసాగింది. సోవియట్ స్పెషల్ ప్లేన్ ఒకటి షాడోను మాస్కో తీసుకురావడానికి బయలుదేరి ఢిల్లీ వైపు ప్రయాణించటం ప్రారంభించింది.

***

గలగలమంటూ ప్రవహిస్తున్నది మిజోనది. నీటి అంచున తల తుడుచుకుంటున్నదొక యువతి. అప్పుడే నీటిలోనుంచి బయటకు రావడం వల్ల నీటి బిందువులు ముత్యాల్లాగా మెరుస్తున్నాయి వంటిమీద. స్విమ్మింగ్ సూట్ బిర్రుగా వంటికి అతుక్కుపోయింది. తుమ్మెద రెక్కల్లా వున్న పొడుగాటి జుట్టును ముందుకుజార్చి టర్కీ టవల్‌తో తుడుచుకుంటున్నది.

'టప్' మని శబ్దం వినిపించి అనుమానంగా నదిని పరీక్షించింది ఆమె. ఆ కాటుక కనులు ఎగసిపడుతున్న అలలను జాగ్రత్తగా చూశాయి. ఇంతలో నీటిని చీల్చుకుని ఆమె కాలి దగ్గర ప్రత్యక్షమయిందొక చెయ్యి. పాదాన్ని గట్టిగా పట్టుకుని గట్టిగా గుంజింది. కెవ్వున కేకపెట్టి నదిలో పడిపోయిందామె. రెండుక్షణాల అనంతరం రెండు తలలు నీటిమీద తేలాయి. రెండవ ఆకారం మెడ చుట్టూ చేతులు చుట్టి కిల కిలా నవ్వింది ఆ యువతి. ఆమెనలాగే చేతుల మీద పట్టుకొని తీసుకువచ్చాడతను.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1041**

* * *

**Read other books of Mr. Madhubabu @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=20**